నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై మంగళవారం జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం శాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల 10 శాతం కోటాతో బీసి, ఎస్సి, ఎస్టి సామాజిక వర్గాలు ఏ విధంగా నష్టపోతున్నాయనే దాని పరిణామాలతో భవిష్యత్తులో విద్యార్థులు ఎంత నష్టపోతారు?, ఎలా నష్టపోతారు? అనే విషయంపై కర్షక్ బీఈడీ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, నాయకులు పాల్గొని సుదీర్ఘమైన చర్చ జరిపి తదుపరి కార్యాచరణకు సిద్ధమవుదామని, కావున అన్ని సంఘాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు జిల్లా, మండల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆహ్వానిస్తున్నస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన డిఇ



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని విద్యుత్ శాఖ సబ్ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో ఓ ఫిర్యాదు అందినట్లు విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఇ) విజయ సారధి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ వలన తరచూ విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, ఇనుప స్తంభాలు, వదులై వేలాడుతున్న వైర్లు ప్రమాదకరంగా మారాయని గండి మాసానిపేట్‌కు చెందిన యువకులు శంకర్, బబ్లు ఫిర్యాదు చేశారని, పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారుల నుండి అందిన వివిధ రకాల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటి సమస్యలను విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రారంభంలో ఆలస్యం

సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని ప్రభుత్వం

- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- క్వింటాకు రూ.100 నష్టపోతున్న వైనం

నవతెలంగాణ-రెంజల్

మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు చేసేదేమీలేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు దళారులకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొందని రైతాంగం పేర్కొంటుంది.



దండిగుట్ట గ్రామ సమీపంలో ధాన్యం కొనుగోళ్లు

రెంజల్ మండల వ్యాప్తంగా సుమారు 14,500 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగుచేశారు. అయితే పోయిన రబీ సీజన్‌లో ప్రభు త్వం కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాకు రూ.2200 ధర చెల్లించింది. ప్రస్తుతం దానిని ఈ ఖరీఫ్ సీజన్‌కు గానూ రూ.2320 పెంచుతున్నట్టు ప్రకటించింది. అయితే మండలంలో పంట కోతలు ప్రారంభమైనా ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదు. దీంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించా ల్సిన పరిస్థితి నెలకొంది. అయితే రైతులు ధాన్యం కోసిన వెంటనే దళారులు రైతుల వద్దకు చేరుకుని క్వింటాకు రూ.2220 ధర చెల్లించి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు రూ.100 వరకు నష్టపోతున్నారు. చేతికొచ్చిన ధాన్యం వాతావరణ మార్పులతో ఎక్కడ తడిసిపోతుందోనన్న భయంతో వెంటనే విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

ఇజ్రాయిల్ దాడులు సరికాదు

- పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలి
- వామపక్షాల డిమాండ్.. ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు సరికాదని వామపక్ష నాయకులు అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ నిజామాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐఎంఎల్ మాస్‌లైన్, ఎంసిపిఐయుల ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం అక్టోబర్ 7న ఇజ్రాయిల్ పాలస్తీనా దేశంలోని గాజాపై దాడి చేసి గత సంవత్సర కాలంగా యుద్ధం కొనసాగిస్తున్నారని దీనివల్ల 45 వేల మంది పాలస్తీనా దేశస్తులు మరణించారని తెలిపారు. ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల వల్ల పాఠశాల, ఆసుపత్రుల మీద దాడులు చేయడంతో ఆ భవనాల కింద ఎన్ని వేల ప్రాణాలు ఉన్నాయో లెక్కలేని పరిస్థితి ఉందని అన్నారు. ఐక్యరాజ్యసమితి, న్యాయస్థానం యుద్ధం ఆపాలని చెప్పినప్పటికీ అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ పాలస్తీనపై దాడులు కొనసాగించడం సబబు కాదని ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతి నెలకొల్పాలని ఇజ్రాయిల్‌ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిపిఐఎం.ఎల్ జిల్లా నాయకులు శివ, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు బి.లింగం, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య, కె.రాజన్న, సిపిఐ(ఎం) నాయకులు నూర్జహాన్, సుజాత, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాజు, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ వెంకట్, బి.రఘురాం, అనిల్, రమేష్, రాధాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన మార్కెట్ కమిటీ ప్రతినిధులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ వ్యవసాయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముప్పాగంగారెడ్డి, వైస్ చైర్మన్‌గా జంగిటి రామచందర్, పాలకవర్గ సభ్యులు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డబ్బులు రూ.8 కోట్ల రూపాయలు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. గత 10 ఏళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. యువతకు నిరుద్యోగ కల్పనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నరసారెడ్డి, ఏఎంసి మెంబర్ మల్లేష్, రత్నాకర్, నగేష్‌రెడ్డి, భక్తవత్సలం (ఢిల్లీ) కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ముప్ప గంగారెడ్డి

సాగులో ఆదర్శం..

ఆరు ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్న రైతు

- వేయి గంధం, జామ మొక్కలు పెంచుతున్న కుప్రియాల్ వాసి
- ఆదర్శంగా నిలుస్తున్న రైతు ఏలేటి భూంరెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని కుప్రియాల్ గ్రామానికి చెందిన ఏలేటి భూంరెడ్డి తనకున్న వ్యవసాయ భూమిలో వివిధ రకాల కూరగాయలను సాగుచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు(అన్నమయ్య) జిల్లాలోని మదనపల్లి గ్రామంలో కూరగాయల సాగును సందర్శించిన ఆయన.. అక్కడ కూరగాయలను సాగును పరిశీలించాడు. దానినే ఆదర్శంగా తీసుకుని ఇక్కడ కూరగాయలను సాగుచేస్తున్నాడు. ప్రస్తుతం ఎకరంలో బీర పంట, నాలుగు ఎకరాల్లో టమోటా, మరో ఎకరంలో కాకర, బెండకాయ సాగు చేస్తున్నాడు. అంతేగాక ఆయన ప్రతి రోజు 15 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. రెండు ఎకరాలలో టమోటా పంట ఇప్పుడిప్పుడే చేతికి వస్తుంది. 25 నుంచి 30 రోజులలో టమాటా పంట చేతికి వస్తుందని ఆ రైతు తెలిపాడు. చేతికొచ్చిన కూరగాయల పంటను కామారెడ్డి మార్కెట్‌కు తరలించి విక్రయిస్తానని తెలిపాడు. కూరగాయ పంటల సాగుతో పాటు గంధం, జామ మొక్కలను సైతం పెంచుతున్నాడు. సాగులో తనకు సహాయంగా భార్య స్వరూప, కుమారుడు ప్రశాంత్‌రెడ్డి ఉంటున్నారని తెలిపారు. సుమారుగా ఎకరానికి రూ.లక్షా 50 వేలు ఖర్చు అయినట్లు చెప్పారు.

రానురానూ కూరగాయల సాగు తగ్గుతోంది. దాంతో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ క్రమంలో కొందరు రైతులు మాత్రం ఇబ్బందులు ఎన్ని ఎదురైనా.. పెట్టుబడికి ఎంత ఖర్చయినా.. కూరగాయాలు సాగుచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ కోవకే చెందిన వ్యక్తి రైతు ఏలేటి భూంరెడ్డి. ఇతర ప్రాంతంలో చేస్తున్న కూరగాయల సాగును తాను ఎందుకు చేయకూడదనే ఆలోచనలో కూరగాయాల సాగును ప్రారంభించాడు ఈ రైతు.





టమాట సాగును చూపుతున్న రైతు ఏలేటి భూంరెడ్డి

సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి

- ముఖ్యమంత్రి కార్యాలయం సీనియర్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న సీనియర్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు పరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సీనియర్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఫ్యామిలీ డిజిటల్ కార్డు నిర్వహిస్తున్నామని, ప్రతీ కుటుంబం సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ధాన్యం సేకరణ, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. సిఎంఒ అధికారి కామారెడ్డి జిల్లాకు చేరుకోగానే జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రంగనాథ్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

పువ్వులను పూజించడం గొప్ప సంస్కృతి

- పోలీస్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిన పోలీస్ కమిషనర్, సిబ్బంది
- అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సంస్కృతి అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అన్నారు. సోమవారం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేటు హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్ ఆవరణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాలలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో ఆడుతూ, ఐక్యత, సోదరభావం, ప్రేమను కలపి రంగరిస్తూ మానవహారం ఏర్పరిచి పాటలుపాడారు. కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డిసిపి (లాఅండ్‌ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డిసిపి (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఎసిపి నాగయ్య, పోలీస్ కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి

- కలెక్టర్‌కు వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో నాయకులు నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీఎస్పీ నాయకులు అడ్వకేట్ నీరడి ఈశ్వర్, బీఎస్పీ నిజామాబాద్ పార్టీ ప్రెసిడెంట్ సింగాడి పాండు, వాగ్మారే సూర్యకాంత్, బీఎస్పీ జిల్లా ఇంచార్జి గైని గంగాధర్, ఖాజాపూర్ అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ ప్రవీణ్, జనరల్ సెక్రటరీ రాములు, వైస్ ప్రెసిడెంట్ విట్టల్, కోశాధికారి నితీన్, అడ్వైజర్ గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్‌రెడ్డి ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ మండలాధ్యక్షులు భీమ్‌రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి, తాయాభ సుల్తానా సలీం, కాల రాజమణి గణేష్, వనిత రామ్మోహన్, పంపరి లతా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి
- గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు, జీపీ కార్మికులు

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ వర్కర్స్‌ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలలో 5 నుంచి 6 నెలలుగా పెండింగ్ వేతనాలు ఉన్నాయని పండుగా సందర్భంగా డబ్బులు లేక గ్రామ పంచాయతీ వర్కర్స్ అవస్థలు పడుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలనీ, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు చేయాలని, విధి నిర్వహణలో చనిపోయిన పంచాయతీ సిబ్బందికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్‌తోపాటు జిల్లా అధ్యక్షులు బాలనర్సు, నాయకులు రాజన్న, మల్లేష్, గోవింద్ రాజారాం, సాయిలు, కిషన్, బాలనర్సు, మల్లేష్, రవి, రాజారాం, సాయిలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కామారెడ్డి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని అన్నారం రైతు వేదికలో నేడు కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కే వెంకట రమణారెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కామారెడ్డి నియోజకవర్గ గ్రామాలైన రెడ్డిపేట్, మద్దికుంట, అన్నారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందించనున్నట్లు తహసిల్దార్ సువర్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అర్జీదారుల నుంచి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారుని సమస్యను పరిశీలించి సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆయా అర్జీదారునికి తన దరఖాస్తుపై తీసుకున్న చర్యల గురించి సమాచారం అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం 82 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నాట్య ప్రదర్శనలో బాల్కొండ చిన్నారులు

నవతెలంగాణ-బాల్కొండ

శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసరలో సోమవారం జరిగిన శ్రీ శారదియా (దసరా) నవరాత్రోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో బాల్కొండకు చెందిన శివం డ్యాన్స్ అకాడమి వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అకాడమీ చిన్నారులు నాట్య ప్రదర్శన చేశారు. నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నదని, చిన్నారులను పలువురు ప్రశంసించారని డాన్స్ అకాడమీ గురువు గుజరాతి స్వాతి తెలిపారు. ఈ ప్రదర్శనలో చిన్నారులు మేక కీర్తన, శ్రీమహేశ్వరి, మిధున, అగ్రతి, సహస్ర, నిత్యశ్రీ, శివ సహస్ర, దుర్గ భవని తదితరులు ఉన్నారు.



వివిధా వేషాధారణలో చిన్నారులు

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. సీసీ టీవీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.



అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మండలకేంద్రం శివారులోని లలిత గార్డెన్‌లో సోమవారం అట్టహాసంగా సాగింది. నూతన చైర్మన్‌గా పాలేపు నర్సయ్య మార్కెట్ కమిటీ కార్యదర్శి మెర్సీ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా సుంకేట బుచ్చన్న, పాలకవర్గ సభ్యులుగా జైడి మధులత, రిక్క ముత్తెన్న, నర్సాపురం జీవన్, క్రిష్టి చిన్న బాబన్న, బాణావత్ రాములు, రొక్కం సంపత్, లక్మ రంజిత్, కోరేపల్లి లింగారెడ్డి, బూత్ పురం మహిపాల్, అబ్దుల్ నవీద్, జవాజి శ్రీనివాస్, జొన్నల నడిపి భూమయ్య, భీంగల్ మండలం ముచ్కూర్ సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, భీంగల్ ఏడిఏ, కమ్మర్‌పల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ బుచ్చన్న, పాలకవర్గ సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార సొసైటీ లిమిటెడ్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ అభినందించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్‌గా నర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

(వేల్పూర్)ఆర్మూర్ : మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, శాసనసభ్యులు భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు అనిల్, మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, తాహెర్‌బిన్, గడుగు గంగాధర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొత్తింటి ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ నర్సారెడ్డి డైరెక్టర్‌కు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.



కమ్మర్‌పల్లి: ప్రమాణస్వీకారం చేస్తున్న పాలేపు నర్సయ్య



ఆర్మూర్: ప్రమాణస్వీకారం చేస్తున్న వేల్పూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గం

విద్యార్థినిని సన్మానించిన సునీల్ రెడ్డి



విద్యార్థినిని సన్మానిస్తున్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన డిగ్రీ విద్యార్థిని సుధనవేణి సాత్విక గౌడ్ ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడంతో బాల్కొండ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, సాత్విక గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్‌లో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. ఇందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివ కుమార్, కిసాన్ ఖేత్ మండలాధ్యక్షుడు ముస్కు మోహన్ రెడ్డి, బెజ్జారం భాను, ఓర్సు రాములు, తదితరులు పాల్గొన్నారు.

ముప్పగంగారెడ్డికి సన్మానం



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ మార్కెట్ చైర్మన్ ముప్పగంగారెడ్డిని మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ శాలువా, పూలమాలతో సన్మానించి పూల బొకేను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గ్గా ముప్ప గంగారెడ్డిని నియమించడంతో సోమవారం మండల మాజీ వైస్ ఎంపీపీ మర్యాదపూర్వకంగా కలిశారు.

గ్రామ మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లు అందుకుంటున్న గ్రామ మంచినీటి సహాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలోగల మిషన్ భగీరథ కార్యాలయంలో అన్ని గ్రామాల మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లను మిషన్ భగీరథ డి ఈ గంగారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా శిక్షణ తీసుకున్న వారు తమ గ్రామాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిశుద్ధమైన నీటిని గ్రామ ప్రజలకు అందజేయాలని తెలిపారు. మిషన్ భగీరథ రిపేర్లు వస్తే స్వయంగా వాటిని రిపేర్ చేస్తూ అడ్డంకులు లేకుండా నీటిని ప్రతి ఇంటికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, డిఈ గంగారాం, ఎంపీడీవో సతీష్, ఏఈ మోహన్ రెడ్డి, ఎంపీఓ యూసుఫ్ ఖాన్, 21 గ్రామాల వాటర్ మెన్లు, చైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అంతర్జాతీయ వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలపై సోమవారం నగరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి హాజరై వస్తు, సేవల నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిజామాబాద్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ మాట్లాడుతూ.. సేవలు, ఆహార పదార్థాల నాణ్యత పరిరక్షణలో కార్పొరేషన్ ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఆహార భద్రతా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెండోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్ కుమార్, వి.యన్.వర్మ మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, రమేష్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు పుల్ల ప్రీతి ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దా పల్లి గ్రామంలోగల తెలంగాణా సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కాలెజీకి చెందిన పుల్ల ప్రీతి, ఈ నెల 09,10,11తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా నుండి ఎంపీక కావడం పట్ల కొరట్‌పల్లి గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమె ముమ్ముందు భవిషత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని వారుకోరారు.



9న మండలాల్లో నిరసన ప్రదర్శనలు

- ఎస్సీ వర్గీకరణ చేయకుండా టీచర్ పోస్టులను భర్తీ చేయడం ద్రోహమే ఎంఎస్ఎఫ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి 11,062 టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేయడమే అవుతుందని ఎంఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు దినేష్ మాదిగ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. 30ఏళ్ల పోరాటం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటే ఆ ఫలాలు మాదిగలకు అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయడం దారుణమన్నారు. దేశంలోని ఎస్సీ వర్గీకరణను ముందుగా తెలంగాణలోనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు విరుద్ధంగా తన పరిధిలో ఉన్న విద్యాశాఖలోనే ఎస్‌సి వర్గీకరణ లేకుండానే 11062 ఉద్యోగాల భర్తీకి సిద్ధపడటం అత్యంత దారుణమని విమర్శించారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండా అడ్మిషన్లు జరుగుతున్న వేల విద్యా అవకాశాలు నష్టపోతున్నారని, రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 9న మండలాల్లో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి బషీర్‌బాద్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నల్ల జెండాలతో నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు దినేష్ మాదిగ పిలుపునిచ్చారు.



కామారెడ్డి: దేవి మండపంలో పూజలు చేస్తున్న మహిళలు



జక్రాన్‌పల్లిలో...

కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

- పలుచోట్ల ఘనంగా కుంకుమ పూజలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి : పట్టణంలోని దేవునిపల్లి స్వప్నలోక్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం కుంకుమ పూజ నిర్వహించారు. అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడకల గోవర్దన్, నీలం రమేష్, మచ్చ నాగరాజు, ధర్మ మురళి, అశోక్ రెడ్డి, లింగం స్వాములు, పసులాది రాజు, ప్రశాంత్, పడిగల రాములు, వాంఖరే అశోక్, రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పూజలు నిర్వహించిన కౌన్సిలర్

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 12వ వార్డ్ కౌన్సిలర్ జంగం నీలకంఠం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం..

మద్నూర్ : మండలంలోని మెనూర్ గ్రామంలో ఊరడమ్మ టెంపుల్ వద్ద ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులు ఈ పండుగను ఘనంగా నిర్వహించారు. మహా అన్నప్రసాదం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలో బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ తొర్లికొండ నర్సారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్‌ను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటిపల్లీ నర్సారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జితెందర్ నాయక్, జక్రాన్‌పల్లి యూత్ యువ నాయకులు అరవింద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని గురడి కాపు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, మాజీ సర్పంచ్ కాట్పల్లి నర్సిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, మాజీ కో ఆప్షన్ బుల్లెట్ అక్బర్ ఖాన్, ఎం.శంకర్, చిట్ల విజయ్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని తానా కలన్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్టు ఎస్సై వంశీకృష్ణరెడ్డి తెలిపారు. సోమవారం వ్యక్తి మృతి చెందిన సమాచారంతో వెంటనే ఘటనా స్థలానికి ఎస్సై వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి గత రెండు రోజులుగా కుర్నపల్లి దర్గా పరిసర ప్రాంతంలో భిక్షాటన చేస్తూ కనిపించినట్లుగా గ్రామస్తులు తెలిపారు. శవాన్ని ఎవరైనా గుర్తుపడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



అర్గుల్ నర్సయ్యకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసయ్యను అదే గ్రామానికి చెందిన ఇండియన్ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి భగవద్గీత అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పడకల్ ప్రసాద్, ఇండియా యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కవిత, అంకంకావ్యలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ వంగ వివేకానంద్, 61,62 బూత్ అధ్యక్షులు యెలిగేటి విట్టల్, పుప్పాల గిరిదర్, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి కాయలకు డిమాండ్



నవతెలంగాణ-ఆర్మూర్

దసరా పండగ సందర్భంగా గుమ్మడి కాయలకు డిమాండ్ నెలకొంది. కొనుగోలు దారులతో పట్టణ కేంద్రంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలు కిటకిటలాడాయి. పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, మున్సిపల్ కార్యాలయాల వద్ద మార్కెట్ ప్రాంతాలు రద్దీగా మారాయి. దసరా రోజున దిష్టి తీయడం ఆనవాయితీ కావడంతో గుమ్మడికాయల కొనుగోలు భారీగా సాగుతోంది. ఒక్కో కాయను రూ.50 నుంచి 100, 200 వరకు అమ్ముతున్నారు.

ప్రజావాణికి 84 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంసి చైర్మెన్‌కు శుభాకాంక్షలు: ఏఐటియుసి



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ముప్పగంగా రెడ్డికి, పాలకవర్గానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి, ఇతరకార్మికుల పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాల, శాలువాతో సత్కరించారు. వారి నాయకత్వంలో మార్కెట్ యార్డ్‌కు పూర్వ వైభవం రావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముప్పగంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో హమాలీ యూనియన్ అధ్యక్షులు పరశురాం, కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి నరేష్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మారయ్యగౌడ్ నియామకం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లోని నీరకేఫ్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గోపా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న ఎస్ఎస్ఆర్ విద్య సంస్థల చైర్మెన్ డాక్టర్ మారయ్యగౌడ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామించారు. మారయ్యగౌడ్ జిల్లా గోపా సంఘంను బలోపేతం చేయడానికి విశేష సేవలు అందించిన విషయాన్ని రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో గుర్తు చేశారు. డాక్టర్ మారయ్యగౌడ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల జిల్లాలోని గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు, గౌడ యువజన సంఘం హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిని కలిసిన పలువురు



నవతెలంగాణ-రెంజల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్న అంతిరెడ్డి రాజిరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రకటించగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జి.సాయిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణంరెడ్డి, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, రవి, వై.శంకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు లచ్చేవార్ నితీన్, చిన్నోళ్ల రాకేష్, డైరెక్టర్ సాయిలు, కుర్మే సాయిలు, శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై బతుకమ్మ విగ్రహం ఏర్పాటు



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మోడెగాం గ్రామ చెరువు కట్టపైన బతకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని మాజీ ఎం.పి.టి.సి జూకంటి సుజాత బాపురెడ్డి తమ సొంత డబ్బులతో విగ్రహాన్ని తయారు చేయించినట్లు తెలిపారు. ఈ విగ్రహాన్ని కనులవిందుగా తయారు చేయించి అక్కడ ఏర్పాటు చేశారు. రోడ్డుపై వెళ్లేవారు ఆ విగ్రహాన్ని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఎడపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు





రెంజల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

చిత్తూచిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ..

- పలు గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

'చిత్తూచిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోన' అంటూ మహిళలు, యువతులు ఆడిపాడారు. సోమవారం పలు గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

ఎడపల్లి : మండలంలోని మంగల్‌పాడ్, కుర్నాపల్లి, జంలం, పోచారం, జానకంపేట్ గ్రామాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు రామిరెడ్డి, సురేష్, శ్రీనివాస్, రవి, ప్రకాష్‌రెడ్డి, ప్రేమ్‌దాస్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్ : మండల కేంద్రమైన రెంజల్‌తో పాటు, తాడ్‌బిలోలి, బోర్గం గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా వివిధ రకాల పూలను సేకరించి ఒకరి కంటే మరొకరు పోటీ పడుతూ బతుకమ్మలను తయారు చేశారు. పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి అనంతరం స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

మల్లాపూర్ గ్రామంలో..

మద్నూర్ : మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలంతా ఆనందోత్సవంగా ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామంలోని వాడవాడల్లో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తూ గ్రామ పరిధిలోని చెరువులో బతుకమ్మలను మహిళలు నిమజ్జనం చేశారు.



రెంజల్‌లో...



మద్నూర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో వస్తున్న మహిళలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- మద్దతు ధర ప్రకటించాలి



ఆర్ఐ రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

వరి కోతలు ప్రారంభమైనా ప్రభుత్వం ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్లు అలీయా బేగం, ఆర్ఐ రవికుమార్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు పుట్టి నడిపి నాగన్న మాట్లాడుతూ మండలంలో వరి కోతలు ప్రారంభమైనా.. ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో రైతన్నలు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు రెట్టింపు కావడంతో ప్రభుత్వం రైతన్నలకు రూ.3500 మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పార్వతీ రాజేశ్వర్, వడ్డెన్న, ఎస్కే నసీర్, పెద్దులు, ఎల్ గంగాధర్, సిద్ధ పోశెట్టి, కాశ రవి, సుదర్శన్ గౌడ్, మన్నె పోశెట్టి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి



మృతి చెందిన లయాఖ్

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ శివారులోని బైపాస్ ట్రై రోడ్డులో గల రవి గార్డెన్ సమీపంలో లాయఖ్ (23)అనే యువకుడు అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఆదివారం రాత్రిచోటుచేసుకుంది. మృతుడి మొహంపై తీవ్ర గాయాలుండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందాడా.. లేక హత్య జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ పట్టణంలోని బసవతారక నగర్ కాలనీకి చెందిన షేఖ్ లాయాఖ్ తన స్నేహితులతో ఆదివారం రాత్రి బైపాస్ ట్రై రోడ్డులోని రావిగార్డెన్ వైపు పంట పోలాల్లోకి వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో లాయఖ్ (23) తీవ్ర గాయాలతో ఉన్నాడని అతని స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సమాచారం అందించారని సీఐ వెంకటనారాయణ తెలిపారు. సమాచారం తెలుసుకున్న వారు కొన ఊపిరితో ఉన్న లాయఖ్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతను మృతిచెందాడని ధృవీకరించారు. పోలీసులకు సమాచారం అందడంతో ఘటనను పట్టణ సీఐ వెంకట నారాయణ పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి మృతుని తండ్రి అబ్దుల్లా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు సీఐ తెలిపారు.

లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయానికి వేలం

- రూ.17,21,000 దక్కించుకున్న వ్యక్తి



వేలం పాటలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో లడ్డు, పులిహోర ప్రసాదములు తయారుచేసేందుకు గానూ రెండు సంవత్సరాల కాలపరిమితికి అమ్ముకునేందుకు దేవాదాయ శాఖ పరిశీలకులు నిజామాబాద్ సుమన్ ఆధ్వర్యంలో ఈవో శ్రీధర్‌రావు సమక్షంలో ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం సోమవారం నిర్వహించారు. ఈ వేలంపాటలో సుమారు 8 మంది వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు. చుక్కాపూర్ గ్రామానికి చెందిన వి.నర్సింగరావు రూ.17,21,000 వేలం పాటలో లడ్డు, పులిహోర ప్రసాదముల దుకాణాన్ని దక్కించుకున్నట్లు కార్యాలయ ఈవో శ్రీధర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు సంతోష్ కుమార్, సురేందర్, లక్ష్మణ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు



మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌ను అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ కేంద్రంలో ఎస్సీ ఫంక్షన్ హాల్ నిర్మాణం గురించి ప్రస్తావించగా చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అమృత్ రావ్, జిల్లా నాయకులు బబ్లు, సురేందర్, డివిజన్ నాయకులు సాయిబాబా, ఉపాధ్యక్షులు దత్తు, మర్లు సాయిలు, సంజీవులు, పద్మారావు, సాయిలు, మొగులయ్య, ఎల్లుబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోయ సాంబశివరావు జన్మదిన వేడుకలను సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీపై అపోహలు వద్దు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వస్తుంది
- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నవతెలంగాణ-గాంధారి

రుణమాఫీపై అపోహలు పెట్టుకోవద్దని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వస్తుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ శేట్కార్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారి పరమేశ్వర్, వైస్ చైర్మన్‌గా ఆకుల లక్ష్మణ్, డైరెక్టర్లుగా అబ్బు షేక్ సంఘని బాబా, పరశురాం, బొమ్మని అనిత, గైని సాయిలు, ఎడ్ల భాస్కర్, కాయితి సాయిలు, భీమ్‌సింగ్, ఆనంద్‌రావు, దూదేకుల రాజ్మిత్‌లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఉన్నతమైన స్థాయికి రావాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను కార్యకర్తలే ఎమ్మెల్యేలుగా మారి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలకు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వివరించాలని తెలిపారు. రుణమాఫీపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వస్తుందన్నారు. గాంధారి మండలానికి క్రీడా మైదానం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ గాంధారి మండలం కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన అతి తక్కువ కాలంలోనే బుగ్గ గండి వద్ద ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేను స్థానిక నాయకులు కార్యకర్తలు గజమాలతో సత్కరించారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు



ఎమ్మెల్యేకు గజమాల వేస్తున్న నాయకులు

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి
- పలువురు సన్మానం

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రంథాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎంపికైన మద్ది చంద్రకాంత్‌రెడ్డిని సోమవారం పలువురు ఘనంగా సన్మానించారు.

దోమకొండ : మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారామ మధు, నాయకులు రామస్వామి గౌడ్, కదిర గోపాల్‌రెడ్డి, బాపిరెడ్డి సంతోష్‌రెడ్డి, అబ్రబోయిన రాజు, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : నూతనంగా నియామకమైన కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శి కాటిపల్లి జైపాల్ రెడ్డి, మాజీ సదాశినగర్ మండల అధ్యక్షులు కాత్మండి సంతోష్ పాటిల్, తాడ్వాయి మండల మాజీ అధ్యక్షులు ఆకిటి స్వామిరెడ్డి ఘనంగా సన్మానించారు.



దోమకొండ: గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన పలువురు



సదాశివనగర్‌లో...

ప్రజావాణికి అధికారులు కరువు

- మూడు శాఖల అధికారులే హాజరు



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ముఖ్యమైన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే హాజరుకావడం లేదు. సోమవారం తహసీల్దార్ ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మూడంటే మూడే శాఖల అధికారులు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి రాజు, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, మరో డిపార్ట్మెంట్ అధికారి మాత్రమే హాజరు కాలేదు. మిగతా వివిధ శాఖల అధికారులు హాజరు కాలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రజావాణికి అధికారులు కరువైతే ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి నిబంధనల ప్రకారం ప్రతి శాఖ అధికారి హాజరయ్యే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బుద్ధ విగ్రహ ఏర్పాటుకు విరాళం



విరాళం అందజేస్తున్న కాంబ్లే గంగాధర్

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన కాంబ్లే గంగాధర్ ప్రస్తుతం కోటగిరి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామంలోని గౌతమ్ బుద్ధ విగ్రహ ఏర్పాటు కోసం రూ.80 వేలు విరాళంగా తథగత్ బుద్ధ విహార్ కమిటీ సభ్యులకు అందజేసినట్టు మండల మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ తెలిపారు. కార్యక్రమంలో పవన్ ఏకంబేకర్, మనోజ్ కుమార్, దత్తు మహారాజ్, వనంజ్ సుభాస్, నర్సింగ్, కరణ్, శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో గ్రామసభ

నవతెలంగాణ-మోపాల్


గ్రామసభలో పాల్గొన్న ఉపాధి సిబ్బంది

మండల కేంద్రంలో గ్రామసభ సోమవారం నిర్వహించారు. అందులో సామాజిక తనిఖీలో భాగంగా 2023-24 జరిగిన ఉపాధి హామీ పనుల ఖర్చులను గ్రామసభలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఎస్ఆర్పి పాండు రంగ, పంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఏడాది జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-ఆర్మూర్

గుడి తాళాలు పగలగొట్టి ఇత్తడి గుడి గంటలు దొంగలించిన కేసులో నిందితునికి సంవత్సరం సాధారణ జైలు శిక్షతో, పాటు వేయి రూపాయల జరిమానా విధించినట్టు పట్టణ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముల దీప్తి సోమవారం తీర్పు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లాపూర్ మండలం హుస్సేన్ నగర్‌కు చెందిన షైక్ బాబు గత సంవత్సరం డిసెంబర్ 19న ఏర్గట్ల శివారు లో గల శివాలయం టెంపుల్ లో రాత్రి పూట గుడి తాళాలు పగలగొట్టి శివాలయంలో గల ఇత్తడి గుడి గంటలు దొంగలించిన కేసు విషయంలో పోలీస్ స్టేషన్లో కొలిప్యాకా శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఎస్ఐ జక్కుల మచ్చేందేర్ కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేశారు. చార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయగా ఈ కేసులో ఏపీపిఓ జి. రామకృష్ణ ఎనిమిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెటా్ౖర. సాక్షాలు రుజువు కాగా సాధారణ జైలు శిక్షతో, పాటు జరిమానా విధించినట్టు తీర్పు వెల్లడించారు.

ఏఎంసి డైరెక్టర్‌కు ఘన స్వాగతం


ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయినేని వెంకటేశ్వర్‌రావుకు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించడంతో సోమవారం మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసి గ్రామానికి రాగా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీజే ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రధాన విడుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు రవి ప్రకాష్. మాజీ సర్పంచ్ రాజేందర్, గ్రామ కమిటీ అద్యక్షులు నరేందర్, సోషల్ మీడియా ఇంఛార్జి జైలొసింగ్, అరిఫ్, రవి గౌడ్, లక్ష్మీ నారాయణ, భూమన్న, అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బాలనగర్ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేయడమైనదని ఎస్ఐ తిరుపతి తెలిపారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు బాలనగర్ గ్రామ శివారులోని శ్మశాన వాటిక వద్ద ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా ఏఎస్ఐ సుశీల్ సిబ్బంది అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 3700 నగదు, రెండు బైకులు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

ఉపాధికి వెళ్ళిన వారు జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి



వీడ్కోలు చెబుతున్న సుచరితరెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఇతర దేశాలకు ఉపాధికి వెళ్లినవారు తగు జాగ్రత్తలు తీసుకొని, పని చేసుకోవాలని ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరితారెడ్డి అన్నారు. నియోజకవర్గం నుండి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో సోమవారం 12మంది ఉపాధి కోసం ఇజ్రాయిల్ దేశం వెళ్లారు. వీరికి ఫౌండేషన్ డైరెక్టర్ ఎయిర్ పోర్టుకు వెళ్లి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఏర్గట్ల విద్యార్థిని



నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ జక్కని సంధ్య మధుసూదన్ కుమార్తె జక్కని శ్రీ వర్షిని వరంగల్ ప్రతిమ రికవరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీవర్షిని మాట్లాడుతూ.. ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఆనందంగా ఉందని, పట్టుదలతో చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మా నాన్న గ్రామీణ వైద్యుడు కావడం వల్ల, నేను కూడా ఆయనను ఆదర్శంగా తీసుకుని డాక్టర్ చదవాలని అనుకున్నానని, కష్టపడి చదివి ఎంబీబీఎస్‌లో సీటు సాధించానని తెలిపారు. ఇంతలా ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.

విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ


డ్రంక్అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో సోమవారం బాల్కొండ ఎస్ఐ బి. నరేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు, మద్యం సేవించిన వానహదారులపై కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన వాహనాల పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు, కానిస్టేబుల్ సాయికుమార్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ

నవతెలంగాణ-ఆర్మూర్/నవీపేట్/మోపాల్

తెలంగాణ సంస్కృతి సప్రదాయాల్లో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానముంది. సోమవారం ఇతర దేశాల్లో స్థిరపడ్డ తెలుగువారు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. అమెరికాలోని చికాగోలో నివసించే నాగంపేట గ్రామానికి చెందిన చందూరి నీలిమ, సామ సూరజ్ కుటుంబ సభ్యులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఒకప్పుడు తెలంగాణ జిల్లాల్లోనే సందడిగా ఉండే బతుకమ్మ నేడు విశ్వవ్యాప్తమైంది. ప్రపంచంలో 64 దేశాల్లో స్థిరపడిన తెలుగువారు బతుకమ్మను నిర్వహించేందుకు ఆసక్తిని చూపుతున్నారు .జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందినవారు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్, గల్ఫ్‌దేశాల్లో బతుకమ్మలను జరుపుకుంటున్నారు.

నవీపేట్: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. గ్రామంలోని మహిళలంతా బతుకమ్మను పేర్చి, డప్పుల బాజాలతో, కోలాటలతో ఆనందంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామబివృద్ధి కమిటి సభ్యులు శ్యామ్,రాజు నవిన్, సాయినాథ్, లక్ష్మణ్, రాములు రాజేందర్, ఆక్లేష్, సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజి సర్పంచ్ సరీన్, నర్సింగ్ రావు పాల్గొన్నారు

మోపాల్: మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


నవీపేట : నాళేశ్వర్‌లో..


ఆర్మూర్ : అమెరికాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పలువురు


మోపాల్‌లో..

9 నెలల్లో 625 రోడ్డు ప్రమాదాలు

- 257 మంది మృతి
- హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వెల్లడి



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుంచి సెప్టెంబర్ నెల వరకు 625 ప్రమాదాలు జరగగా 257 మంది మరణించారని నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సోమవారం వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న చర్యలను వివరించారు. జనవరి నెల నుంచి మే నెల వరకు 173 మంది మరణించగా, జూన్ నెలలో నెంబర్ ప్లేట్స్ లేనివి, నంబర్ ప్లేట్ సక్రమంగా లేకపోవడం, త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ లాంటి వాటి మీద ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్, ట్రాఫిక్ , లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేసి కేసులు బుక్ చేశారని పేర్కొన్నారు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు కేవలం 84 మంది మాత్రమే మరణించారనీ, అదేవిధంగా 2022లో జనవరి నుండి సెప్టెంబర్ వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 44 శాతం మంది మరణించగా 2023లో 40 శాతం మంది, 2024లో 39 శాతం మంది మరణించారని వివరించారు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి నిజామాబాద్ జిల్లాలో జూన్ నుండి సెప్టెంబర్ వరకు 2800 పైచిలుకు కేసులు, రూల్స్‌ను అతిక్రమించిన వారి మీద బుక్ చేసి జరిమానాలు విధించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు కలిసి హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొ న్నారు. అవగాహన కల్పిం చడం వల్ల సెప్టెం బర్‌లో కేవలం 13 మరణాలు మాత్రమే సంభవించా యని తెలి పారు. కావున ద్విచక్ర వాహన దారులు వాహనాలను నడిపే టప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలనీ, ప్రమాదాలు జరగకుండా తగిన నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కమ్మర్‌పల్లి ఐటిఐలో ఆరవ విడత వాక్ ఇన్ అడ్మిషన్లు

- అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రిన్సిపాల్ కోటిరెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పన శిక్షణ శాఖ, ప్రభుత్వ ఐటిఐ కమ్మర్ పల్లి(బషీరాబాద్) లో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు 6వ విడత వాక్ ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కమ్మర్ పల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎం. కోటిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలో న్యూఏజ్ కోర్సులలో 172 సీట్లు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సంవత్సర కాల వ్యవధితో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్లో 40సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40సీట్లు, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ లో 20సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల కాలవ్యవధితో బేసిక్ డిసిగ్నేర్మా మరియు వర్తువల్ వెరిఫైయర్ (మెకానిక్)లో 24సీట్లు, అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మెషినింగ్ టెక్నీషియన్ లో 24 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ లో 24సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రాంత వాసులు, పదవ తరగతి పాసైన బాలబాలికలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్‌లో చేసుకునేందుకు 14 సంవత్సరాలు పైబడిన వారు అర్హులని, అడ్మిషన్లకు వయోపరిమితులు లేదని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న వారికి ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు బషీరాబాద్‌లోని ఐటిఐలో అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు ఆన్ లైన్ అప్లికేషన్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని సూచించారు. అభ్యర్థులు తమకు నచ్చిన వివిధ ట్రేడ్స్ సీటు పొందాలని ఆయన కోరారు.

తెలంగాణ సాంస్కృతిక పండగలపై రేవంత్ సర్కార్ కన్నెర్ర

మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ సాంస్కృతిక పండగలపై రేవంత్ సర్కార్ కన్నెర్ర చేస్తున్నారని, బతుకమ్మ చీరల పంపిణీ ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన పండగలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి అన్ని మతాల వారిని గౌరవించారని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలు ప్రతి ఇంటికి పంపిణీ చేశారనీ తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక ప్రతి పండుగను బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్త శుద్దితో నిర్వహించింది కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మన పండుగలను కనుమరుగు చేశారని పేర్కొన్నారు. వచ్చిన ఏడాదిలోపే ఆయన 6 గ్యారంటీలు అంటూ ఉన్న భరోసాలు లేకుండా చేశారని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు మున్సిపాలిటీతో కలిపి పది సంవత్సరాలుగా సుమారు 13 లక్షల చీరలు తమ హయాంలో అడబిడ్డలకు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ పండగలపై వివక్ష చూపెట్టవద్దని, ఇలానే చేస్తే తెలంగాణ ప్రజలు హైడ్రా కంటే ఎక్కువ భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజేందర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


కొప్పు రాజేందర్‌కు నియామకపత్రం అందజేస్తున్న నరేందర్‌గౌడ్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న జక్రాన్‌పల్లి మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన కొప్పు రాజేందర్‌ను రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా నియమిస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ నియామక పత్రం సోమవారం అందజేశారు. అనంతరం నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం.. కులగణన వెంటనే పూర్తి చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసి కులగణన, చట్టసభల్లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీల వాటా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొప్పు రాజేందర్ మాట్లాడుతూ.. బీసీలకు ఎక్కడ అన్యాయం జరిగిన ముందుండి పోరాడుతానని అన్నారు. గత ప్రభుత్వం కులగణన చేపట్టలేక పోయిందని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కులగనన చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసగించిందని వారికి బీసీలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి బీసీలకు లోన్లు, సబ్సిడీలు ప్రకటించి బీసీల వ్యాపార అభివృద్ధికి సహకరించి ఆదుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు, చట్టసభలలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అబ్బగోనీ అశోక్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నారగౌడ్, రాష్ట్ర కార్యదర్శులు దాసరి మూర్తి, జగడం వెంకన్న, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రాస శ్యామ్, సూరినీడ దశరథ్, మండల నాయకులు మార్వాక నవీన్, బీసీ కుల సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుబాయ్ బతుకమ్మ ఉత్సవాల్లో ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న దౌనెల్లి చింటు

నవతెలంగాణ-నవీపేట్

దుబాయ్‌లో 2024 సంవత్సరంలో ఐపీఎఫ్ (ఇండియన్ పీపుల్స్ ఫోరమ్) సంస్థ ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో సోమవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా దౌనెల్లి చింటు ఉత్తమ అవార్డు అందుకున్నారు. దుబాయ్‌లో ఐపీఎఫ్ సంస్థ ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ తరుపున జనతా ఎక్స్‌ప్రెస్ కంపెనీ, ఏర్పాటుచేసిన నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఈయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకోసం దుబాయిలో ఉన్న తెలుగు వారి కోసం తక్కువ ధరలలోనే తమ లగేజ్‌ను రాష్ట్రానికి పంపేలా సంస్థను ఏర్పాటు చేసుకుని సహకారాన్ని అందిస్తున్నట్టు వారి సన్నిహితులు తెలిపారు. దుబాయ్ దేశంలో మన సంస్కృతిక సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండుగు విశిష్టతను గొప్పతానాన్ని చాటి చెప్పిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్‌లో ఒక్కడిగా జిల్లాకు చెందిన ఈయన అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు మట్లాడుతు జనతా ఎక్స్ ప్రెస్ ద్వారా దుబాయ్ లో ఉన్న తెలంగాణ ప్రజలకు తక్కువ దరలకే తమ వస్తువులను ఇంటికి పంపేలా, చేయడం అభినందనీయమని, దుబాయ్ లో ఎర్పాటు చేసినా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని అవార్డు పొందడం మా గ్రామం తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఐపీఎఫ్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలో బాధిత కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు చింత గణేష్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా గణేష్ పార్టీకి అందించిన సేవలను సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మ ృతుడు గణేష్ భార్య ను ఓదార్చి ధైర్యం చెప్పారు. హాసకొత్తూర్‌లో అడ్వకేట్ ఏలేటి గంగాధర్ మాతృమూర్తి గంగవ్వ ఇటీవల అనారోగ్యంతో కాలం చేయడంతో పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను గంగాధర్‌ను అడిగి తెలుసుకున్నారు. గంగవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, నోముల నరేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రేణిగుంట విమానాశ్రయంలో పీసీసీ అధ్యక్షునికి స్వాగతం

నవతెలంగాణ కంఠేశ్వర్



తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తిరుపతికి చేరుకున్న సందరర్భేగా సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరర్భేగా ఆయనకు పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛమంద చేసి ఘనంగా సన్మానించారు.